# దళితబంధు పేరుతో దోపిడీ

**కొణిజర్ల, కెరటం న్యూస్**

దళితబంధు పేరు చెప్పి బీఆర్ఎస్ నాయకులు నిరుపేద దళితుల వద్ద దోచుకుంటున్నారని కొణిజర్ల మండల కాంగ్రెస్ నాయకులు, పెద్దమునగాల గ్రామ సర్పంచ్ పరికపల్లి శ్రీనివాసరావు విమర్శించారు. యూనిట్లు వస్తాయో రావో కానీ, దళితులను మాత్రం అప్పులు తెచ్చి లంచాలు ఇచ్చేలా ఆశలు రేకెత్తించి బహిరంగంగానే పప్పు బెల్లం అమ్ముకున్నట్టు యూనిట్లు అమ్ముకుంటున్నారని శ్రీనివాసరావు ఆరోపించారు. ఇదేనా బీఆర్ఎస్ ప్రభుత్వం దళితులకిచ్చే సంక్షేమం అని విమర్శింఆచారు. కొణిజర్ల మండల కేంద్రంలో కొనిజర్ల మండల కాంగ్రెస్ నాయకులు పెద్ద మునగాల సర్పంచ్ పరికపల్లి మాట్లాడుతూ దళితులు ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన పనిలేదని దళిత బంధు మీ హక్కుని దళితబందు. వచ్చినవాళ్లను ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే ఎందుకు ఇవ్వాలని నిలదీయాలని సూచించారు. అదేవిధంగా మీరు గతంలో వచ్చిన లిస్టుని పక్కన పెట్టి మరొక లిస్టు ఇవ్వడం దారుణమని అన్నారు. ఒక్కక్క దళిత బందుకు రూ.3 లక్షల రూపాయలు చొప్పున బీఅర్ఏస్ నాయకులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఎవరైనా డబ్బులు అని బెదిరిస్తే కచ్చితంగా దీని మీద కలెక్టరేట్ ఎదురుగా ధర్నా చేస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ నాయకులు మీ కమీషన్ల కోసం పేద దళితుల జీవితాలతో ఆడుకుంటు న్నారని గ్రామాల్లో రేపు ఓట్ల కోసం ఎలా వస్తారనీ దళితులే నిలదీస్తారని అన్నారు. ఎలెక్షన్ కొడ్ వస్తే ఇవి వస్తాయెలేదో అని బీఅర్ఏస్ నాయకుల మాటలు నమ్మొద్దని బీసీ బందుకు కూడా డబ్బులు వసూలు చేస్తున్నారని చెప్పి తెలిపారు. గృహలక్ష్మి పథకం కూడా బీఆర్ఎస్ నాయకులు పంచుకుంటున్నారనీ విమర్శించారు. దళితబంధు లబ్దిదారులను దగా చేస్తూ నిరుపేదల వద్ద లక్షలు యూనిట్లు అందిస్తామని ఆశ చూపి బీఆర్ఎస్ నాయకులు లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయని త్వరలోనే అక్రమార్కుల బండారం బయటపెడతామని హెచ్చరించారు. ఒక్కో యూనిట్‌ను మార్కెట్లో కూరగాయల్లా అమ్ముతున్నారనీ, ఇదేనా దళితుల సంక్షేమం కోసం చేసే ప్రయత్నమని విమర్శించారు. కేవలం బీఆర్ఎస్ నాయకులకు ఈ పథకం వరంలా మారిందని విమర్శించారు. కొణిజర్ల మండలంలో దళితబంధు పేరుతో వసూలు చేస్తున్నట్టు వస్తున్న ఆరోపణలపై త్వరలోనే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సర్వేచేసి దోషులను ప్రజల ముందు నిలదీసి జిల్లా, రాష్ట్ర ఉన్నతాధి కారులకు ఫిర్యాదుచేసి చట్ట పరంగా చర్యలు తీసుకునేలా కాంగ్రెస్ పోరాడు తుందన్నారు. నిరుపేదలకు అందాల్సిన దళితబంధు పథకం ఆర్ధికంగా ఉన్నవారికి కేటాయించి, వారి వద్ద లబ్దిపొందుతున్నారని ఆరోపించారు. బహిరంగంగానే కొణిజర్ల మండలంలో దళితంబధు పేరుతో డబ్బులు దండుకోవడం దారుణ మన్నారు. కొణిజర్లలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆత్మ



కమిటీ చైర్మన్ కోసూరి శ్రీను, కొణిజర్ల సర్పంచ్ సురంపల్లి రామారావు, బండారు శ్రీను, కొనకంచి మోషే, నరేంద్ర నాయుడు, ఊట్కూరు రంజిత్, కావూరు శీను, కటుకూరి నరసింహారావు, పరిమళ నరేష్, చిన్న బాబు, నక్క కిషోర్, రచ్చ, దొడ్డ బాబు, రామకోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కావ్య హాస్పిటల్స్‌లో

# ఆధునిక వైద్య సేవలు



- **కావ్య హాస్పిటల్లో అత్యాధునిక ఆర్టిఫీషియల్ ఇటెలిజేన్సి ఇన్ డయాబెటాలజి, ఎండోక్రైనలజి సేవలు ప్రారంభించిన ఎమ్మెల్సీ తాతా మధు, మేయర్ నీరజ**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

పెరుగుతున్న సాంకేతిక రంగాన్ని అందిపుచ్చు కుంటూ... ఖమ్మం జిల్లా కేంద్రంలోని కావ్య హాస్పిటల్లో అత్యాధునిక పరికరాలతో సులభతరమైన వైద్య సేవలను క్షణాల్లో అందించేందుకు అత్యాధునిక పరికరాలతో రోగులకు వైద్యసేవలు అందిస్తూ... తెలంగాణ రాష్ట్రంలోనే ఉత్తమ వైద్యురాలిగా పలు ప్రశంసలు, అవార్డులు పొందిన ఏకైక మహిళా వైద్యురాలు..డాక్టర్ కావ్యాచంద్ యాలముడి అని, ఆమె వైద్యసేవలు భేష్ అంటూ.. ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధు, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ కొనియాడారు. వైద్యరంగ%శీ%లో ఎప్పటికప్పుడు అప్ డేట్ గా ఉంటూనే మెరుగైన వైద్య సేవలను అందిస్తూ.. ఎండోక్రైనాలజి విభాగంలో మంచి పేరు తెచ్చుకున్నారని వారన్నారు.. ప్రస్తుత సమాజంలో ప్రతి మనిషి తన దైనందిత జీవనంలో వత్తిడిలోనూ కాకుండా తగిన ఆరోగ్య జాగ్రత్తలు, ఆహార నియమాలు పాటిస్తే మేలని డాక్టర్ కావ్యా



చంద్ యాలముడి అన్నారు.. ఆరోగ్య పరంగా ఏమైనా సందేహాలు, మధుమేహం పట్ల జాగ్రత్తలు, వాటు ఆహార నియమాలు తదితర అంశాలపై తాను తన హాస్పిటల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆమే తెలిపారు..లితొలుత పలు వైద్య పరికరాలను వారు ప్రారంభించారు. తొలి వైద్య పరీక్షను ఎంఎల్సి తాతా మధు స్వయంగా చేయించుకున్నారు. ఈకార్యక్రమంలో కావ్యా హాస్పటల్ చైర్మెన్ రవీందర్ యాలముడి, ఉమ్మడి ఖమ్మం జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు. జర్నలిస్ట్ జానిపాషా, ప్రసూన పారుపల్లి, రోజారాణి, రాధాకృష్ణ, పిట్టల శ్రీకాంత్, బీ వెంకటేశ్వర రావ్, రబ్బానీ, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.